# వడ్డెళ్ళ వెంకటేశ్వర్లు



వడ్డెళ్ళ వెంకటేశ్వర్లు గారు సుబ్బయ్య సుబ్బమ్మ దంపతులకు 1934 వ సంవత్సరంలో జన్మించారు. వీరు పూర్వీకుల నుండి చేకూరపాడు గ్రామంలో స్థిర నివాసం ఉంటూ ఉన్నారు.

వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుండి వీరు కూడా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్నారు. మిత్రులతో కలసి పౌరాణిక నాటకాలలో నటిస్తూండేవారు. దుర్యోధనుడు, భీముడు లాంటి పాత్రలు చేసేవారు. వీరు నిగర్వి. నెమ్మదస్తులు. అలోచించి మాట్లాడేవారు.

వీరి వివాహం నాగేంద్రమ్మ తో జరిగింది. వీరికి ముగ్గురు అబ్బాయిలు. పెద్ద అబ్బాయి శ్రీనివాస్ హైద్రాబాదు లో వారి అమ్మాయి వాళ్లకు ప్యాపారంలో చేదోడుగా ఉంటూ సహకరిస్తున్నారు. రెండవ అబ్బాయి ప్రభాకర్ వూళ్ళోనే వ్యవసాయాంలోనే స్థిర పడ్డారు. చిన్నబ్బాయి భాస్కర రావు చిర్వానుప్పలపాడులో స్థిరపడ్డారు.

వీరు ఊరిలో పాఠశాల పెడదామనే ఆలోచన కీIIశే పేరయ్య గారు తీసుకురాగా సంతోషంగా వీరునూ వ్యస్థాపక సభ్యునిగా కమిటీలో చేరి అన్ని విధాలా సహకరించారు. సభ్యుల మధ్య గాని ఉపాధ్యాయులకు కమిటీకి మధ్య గాని సమస్యలేమైనా ఉంటె నేర్పుగా సర్ది చెప్పి పరిష్కరించే వారు. వీరు19 .08.2003 న చనిపోయే వరకు కమిటీలో సభ్యునిగా కొనసాగారు.

తరువాత వీరి చిన్నబ్బాయి భాస్కర రావు కమిటీలో చేరి ప్రస్తుతం అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.